సిరిసిల్ల, సిద్ధిపేట తరహాలో

రామగుండాన్ని మార్చుకుందాం

- రామగుండం భవిష్యత్తు పెంచేలా మెడికల్ కళాశాల
- ఐటీ, ఇండస్ట్రియల్ పార్కు,సబ్ రిజిస్టర్ ఆఫీస్ మాంజూరు
- వ్యాపారస్తులకు తాము ఎల్లప్పుడూ అండగా నే ఉన్నాం
- లక్ష్మినగర్లో వన్ వే ఎత్తివెయుంచా వ్యాపారు ఇబ్బందులు తొలగించా
- రామగుండం లో బి.ఆర్. ఎస్ పార్టీ గెలుపును మంత్రి కేటీఆర్ కి బహుమతిగా ఇద్దాం
- బి.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలుస్తుమని ప్రకటించిన లక్ష్మి నగర్ వ్యాపారులు
- ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని అక్టోబర్ 11 (నినాదం న్యూస్):
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భవిష్యత్తు లేదని ఇక్కడ వ్యాపారుల నానుడి ఉండేదని... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ల ఆశీస్సులతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో వైద్య కళాశాల ప్రారంభించామని... ఈ ప్రాంతానికి ఐటీ , ఇండస్ట్రియల్ పార్కు, సబ్ రిజిస్ట్రర్ ఆఫీస్ మాంజూరు చేయుంచి రామగుండం భవిష్యత్తును పెంచామని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 50 వ డివిజన్ లో ఓ ఫంక్షన్ హాల్లో లక్ష్మి నగర్ వ్యాపార వర్గాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గోదావరిఖని ప్రధాన వ్యాపార కేంద్రామైనా లక్ష్మి నగర్ లో వన్ ఎర్పాటుతో వ్యాపారుల సాగకా అనేక ఇబ్బందులు వ్యాపారులు పడేవారని తాము ఎమ్మెల్యే గెలిచిన తర్వాత పోలీసు అధికారులతో మాట్లాడి లక్ష్మి నగర్లో వన్ వే ఎత్తి వేయించామన్నారు. బంగారం దుకాణాల యాజమానులకు పోలీసుల నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాము చూసామని చెప్పారు. సిఎం కే.సి.ఆర్ ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఎర్పాటు సబ్రిజిస్ట్రార్ కార్యాలయం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఐటి పార్క్ ఇండస్ట్రీయల్ పార్కు మాంజూరు చేయుంచి రామగుండం భవిష్యత్తు పెంచామన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో ప్రత్యేక రాష్ట్రంలో ఈ ప్రాంత వ్యాపారస్తులు ఉద్యమానికి సహకారం అందించారని అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో మూడు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టి ప్రతి డివిజన్లో సమస్యల పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. లక్ష్మి నగర్ వ్యాపారస్తుల సమస్యల పరిష్కారం కోసం పని చేశామని వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ అందించాలని రాష్ట్ర మంత్రి కే.టి రామన్న గారికి రామగుండం గెలుపును బహుమతిగా అందించి రామగుండం నియోజకవర్గాన్ని సిద్ధిపేట సిరిసిల్ల తరహాలో అభివృద్ధి చేసుకుందామన్నారు. పదవుల కోసం ఆరాటపడే వాన్ని కాదని ప్రజల ఆకాంక్షను నెరవేర్చే నాయకుడన్నారు. రాజకీయాల్లో ఏది పడితే అది మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తున్నారని ఇలాంటి దుర్మార్గమైన వ్యక్తిగత విమర్శలు తామెప్పుడూ ఎవరికైనా చేయలేదని అన్నారు.
రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ రామగుండం దశాబ్ది ప్రగతి సభలో రామగుండం నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ కి భారీ మెజార్టీ అందిస్తే రామగుండం దత్తత తీసుకుంటాని ప్రకటించారని, ఈ ప్రాంతం అభివృద్ధిపై కేటీఆర్ కి ఉన్న అభిమానం ప్రేమతో ఈ దత్త ప్రకటన చేశారని రామగుండం నియోజకవర్గం లోని ప్రజలందరూ నవంబర్ 30 వ తేదీన ఆశీర్వదించి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కి భారీ మెజార్టీ అందించాలని కోరారు. ఈ సందర్భంగా 50 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామెజుల మహేష్ ఎమ్మెల్యే సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. గులాబీ జెండా కప్పు పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ నాయకులు కౌషిక హరి కార్పోరేటర్ గనముక్కల మహలక్ష్మి తిరుపతి కల్వచర్ల కృష్ణ వేజి భూమయ్య బాల రాజ్ కుమార్ కో ఆప్షన్ సభ్యులు ఎం.డి.రఫీ, వంగ శ్రీనివాస్ గౌడ్ నాయకులు తానిపర్తి గోపాలరావు బాలసాని స్వామి గౌడ్ లక్ష్మి నగర్ వ్యాపార సంఘాల నాయకులు వ్యాపారులు సడిపెల్లి సాగర్ రావు బంక రామస్వామి ముచ్చకుర్తి చంద్రమౌళి తూముల అశోక్ రావు ఎలప్ప లక్ష్మినారాయణ చారి రాజేందర్ ఆడెపు శంకర్ నంబయ్య ముదుతనపల్లి సారయ్య భాస్కర్ రెడ్డి సర్వర్ గణేష్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జె.వి రాజు పొన్నం లక్ష్మన్ మేతుకు దేవరాజు బంధె నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

IndoStar Home Finance Private Limited
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 Tel: +91 22 45107701
Email: connect@indostarhfc.com; Website: www.indostarhfc.com

నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా మాస్టర్ డైరెక్షన్- నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ- హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వు బ్యాంక్) డైరెక్షన్స్, 2021 లోని పేరాగ్రాఫ్ 93 నిబంధనలను అనుసరించి, కంపెనీ యొక్క కార్యకలాపాలు సమీపంలోని **బ్రాంచ్ కార్యాలయం : ఇం.నెం. 17-4-10/2, మైత్రివనము, సిద్ధిపేట్, తెలంగాణ- 502103**కు మార్చబడుతున్నందువలన **రంగదామపల్లి, మిట్టపల్లి, ప్లాట్ నెం.39, సర్వే నెం.972/ఎ, మైత్రివనము, 2వ అంతస్తు, బ్లాక్ ఆఫీస్ మెనుకవైపు, సిద్ధిపేట, ఆంధ్రప్రదేశ్ - 502103** వద్ద బ్రాంచ్ కార్యాలము **10 జనవరి, 2024** నుండి వ్యాపార సమయములు ముగిసిన తరువాత మూసివేయబడును. ఒకవేళ ఏదైనా సహాయం అవసరమైనచో మీరు పైన తెలిపిన సమీపంలోని బ్రాంచ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును లేదా **connect@indostarhfc.com** ఇ-మెయిల్ పంపవచ్చును. ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (**www.indostarhfc.com**)లో కూడా పొందవచ్చును.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
సం/- నిధి సదాని
తేది : 11.10.2023 కంపెనీ సెక్రెటరీ

IndoStar Home Finance Private Limited
Regd. Office: - Unit No. 305, 3rd Floor, Wing 2/E, Corporate Avenue, Andheri- Ghatkopar Link Road, Chakala, Andheri (East), Mumbai – 400093
CIN : U65990MH2016PTC271587 Tel: +91 22 45107701
Email: connect@indostarhfc.com; Website: www.indostarhfc.com

నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, మాస్టర్ డైరెక్షన్- నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ- హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (రిజర్వు బ్యాంక్) డైరెక్షన్స్, 2021 లోని పేరాగ్రాఫ్ 93 నిబంధనలను అనుసరించి, కంపెనీ యొక్క కార్యకలాపాలు సమీపంలోని **బ్రాంచ్ కార్యాలయం : ఇం.నెం.15-1-422/ఏ & బి, రెండవ అంతస్తు, "ఎస్‌ఎస్ లెజెండ్ కాంప్లెక్స్" ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఎస్‌ఐపి రోడ్, రంగంపేట్, వరంగల్, తెలంగాణ -506002** కు మార్చబడుతున్నందువలన **ఇం.నెం. 2-1-583/A, 2-1-583/1, 2-1-583/2, KUC జంక్షన్ దగ్గర, హన్మకొండ, వరంగల్ జిల్లా- 506001** వద్ద బ్రాంచ్ కార్యాలము **11 జనవరి, 2024** నుండి వ్యాపార సమయములు ముగిసిన తరువాత మూసివేయబడును. ఒకవేళ ఏదైనా సహాయం అవసరమైనచో మీరు పైన తెలిపిన సమీపంలోని బ్రాంచ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చును లేదా **connect@indostarhfc.com** ఇ-మెయిల్ పంపవచ్చును.
ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (**www.indostarhfc.com**)లో కూడా పొందవచ్చును.

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున
సం/- నిధి సదాని
తేది : 11.10.2023 కంపెనీ సెక్రెటరీ

గృహలక్ష్మీ లబ్ధిదారుల
గుండెల్లో గుబులు

పరకాల అక్టోబర్ 11 (నినాదం న్యూస్) :
పరకాల నియోజకవర్గం లో 3000 మంది గృహ లక్ష్మీ లబ్ధిదారుల గుండెల్లో గుబులు మొదలైంది. ఎలక్షన్ కోడ్ రావడం తో గృహలక్ష్మి లబ్ధిదారులు తలలు పట్టుకున్నారు. మాకు బేస్మెంట్ లెవెల్ బిల్లులు పస్తాయా. లేక మా మరణమే శరణ్యమా. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గృహలక్ష్మి లబ్ధిదారులు గృహలక్ష్మి పథకంలో ఇల్లు కట్టుకోవాలని ఆశతో నీడ ఉన్న గుడిసెలను తొలగించి నూతన ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి బేస్మెంట్ లెవెల్ లేపే సరికి ఎలక్షన్ కోడ్ రావడంతో డబ్బులు నిలిపివేయడంతో వారిపరిస్థితి గోరంగా మారింది.

బిఆర్ఎస్ ఓటమి... కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఉత్తం పద్మావతి రెడ్డి

మునగాల అక్టోబర్ 11 (నినాదం న్యూస్):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని , అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములను అమలు చేస్తామని టి పి సి సి ఉపాధ్యక్షురాలు, కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చెప్పారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాముల, కోదండరాంపురం, నరసింహపురం, ముకుందాపురం, బరాఖత్ గూడెం, గణపవరం,తిమ్మారెడ్డి గూడెం,కొక్కిరేణి,కలకోవ, నారాయణగూడెం,కృష్ణానగర్, మునగాల తదితర గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం కొనసాగుతుంది. మండలంలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని వీడి పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరారు.ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ...రాష్ట్రంలో ఉన్నటుపంటి అవినీతిని అరికడితే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు స్కీమ్లను సులువుగా అమలు చేయవచ్చునని, రాష్ట్రంలో అవినీతి తీవ్రంగా పెరిగిపోయిందని,ఆరు గ్యారెంటీ స్కీం వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల వారు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని, పెరిగిన ధరలకు అనుకూలంగా సామాన్య ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవించాలనే కాంగ్రెస్ పార్టీ ఈ పథకాలు ప్రవేశపెట్టిందని పద్మావతి అన్నారు. డిసెంబర్ లో ఆసెంబ్లీకి జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాశం.సీతయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, పంగవీటి రామారావు, మాతంగి బసవయ్య,కాసర్ల కోటేశ్వరరావు, కొప్పుల జైపాల్ రెడ్డి,జివి.జానకి రెడ్డి, బచ్చు అశోక్, దేవినేని రవి, మండవ చంద్రయ్య, మట్టయ్య, కాలే సామేల్, ఎలక. శ్రీలతరెడ్డి, విజయమ్మ మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేలమర్రిలో సిపిఎం నుంచి కాంగ్రెస్‌లో చేరికలు అవాస్తవం

మునగాల,అక్టోబర్ 11 (నినాదం న్యూస్):
మునగాల మండల పరిధిలోని నేలమర్రి లో సిపిఎం పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టుగా వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టపల్లి ఉపేందర్, మామిడి గోపయ్య లు తెలిపారు.బుధవారం నేలమర్రి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బచ్చకూర స్వరాజ్యం, బట్టిపల్లి ఉపేందర్, మామిడి గోపయ్యలు మాట్లాడుతూ.... సిపిఎం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టుగా వచ్చిన తప్పుడు వార్తలు అవాస్తమని, గతంలో మిత్రపక్షాలు బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థిని ఓడించడానికి పోటీకి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీలో గెలవలేమని, ఓడిపోతామని భావించి నామినేషన్లు ఉపసంహరణ చేసుకోకుండా ఆరోజున టిఆర్ఎస్ పార్టీలో చేరి అభ్యర్థి తరుపున ప్రచారం చేసినవాళు కాంగ్రెస్ పార్టీ జెండాను టిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసి ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో తమ ఉనికిని కోల్పోయిన వారు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని ఓడించడానికి వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలతో కలసి ఇండియా కూటమిని ఏర్పాటుచేసి పనిచేస్తున్న తరుణంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని గద్దె నుండి దింపి ఇంటికి పంపించడానికి జరుగుతున్న రాజకీయ సమీకరణలో నేలమర్రి కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇలాంటి తప్పుడు ప్రచారాలను మానుకోవాలని రాబోయే రోజుల్లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు సిపిఎం పార్టీతో కలిసి పని చేయాల్సిన అవసరం వస్తుందని కాబట్టి ఇలాంటి అనత్య ప్రచారాలను మానుకోవాలని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జలగంజిడయ్య,కొంపెల్లి కోటయ్య,బచ్చలకూర సుధాకర్, పార్టీ నాయకులు బట్టిపల్లి సుందరయ్య, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు,గోవర్ధన్, గురవయ్య,సికిందర్, మల్సూర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా "ఇంటింటికి కాంగ్రెస్- గడపగడపకు కాంగ్రెస్"

కల్లూరు అక్టోబర్ 11(నినాదం న్యూస్):
ఏఐసిసి,టిపిసిసి పిలుపు,మాజీమంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాలతో కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్ అధ్యక్షతన,బూత్ క్లస్టర్, మండల ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వెంకటాపురం గ్రామంలోని బూత్ నెంబర్ 92 లో బుధవారం కాంగ్రెస్ నాయకులు గ్రామప్రజలతో మమేకమై గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీల గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి అందజేసి దళితులకు, గిరిజనులకు,మైనార్టీలకు, వృద్ధులకు, విద్యార్థులకు, మహిళలకు, నిరుద్యోగులకు, ఉద్యోగులకు, బీదలకు,బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 హామీల గ్యారంటీలను అమలుచేస్తుందని వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపిటి కన్వీనర్ కొండూరు కిరణ్,కల్లేపల్లి రమేష్,రాఘవరెడ్డి, రాయల వెంకటేశ్వర రావు, సుందరం, ఎ.సు వెంకటే శ్వర రావు, కల్లేపల్లి సామేలు, కుటుంబరావు ఆనందరావు, శాంతయ్య, రాయల కోటేశ్వర రావు, ముల్లంగి ఉదయ్,కుమార్, రాయల సురేష్,కోట వెంకటేశ్వర రావు, చాట్ల పండసం,కల్లేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వాణంలో అధికారులేదే కీలకపాత్ర

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, అక్టోబర్ 11(నినాదం న్యూస్):
ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై కలెక్టర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెక్టోరల్ అధికారులు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. శిక్షణా సామాగ్రి, చేయాల్సిన, చేయకూడని, చెక్ లిస్ట్ , హ్యాండ్ బుక్ లు పంపిణీ చేశామన్నారు. ఎన్నికల సజావు నిర్వహణకు సెక్టోరల్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఇదివరకే విడి విడిగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు, బుధవారం సంయుక్తంగా అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండి రాష్ట్రంలో ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చాయని ఆయన అన్నారు. పబ్లిక్ స్థలాల్లో ప్రచార సంబంధ హోర్డింగులు, పోస్టర్లు తదితరాల తొలగింపు చేసినట్లు, ఎక్కడైనా ఇంకా దృష్టిలోకి వస్తే, వెంటనే తొలగించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు క్రియాశీలం అయ్యాయన్నారు. చెక్ పోస్టులు పెట్టడం జరిగిందన్నారు. ఓటరును ప్రభావితం చేసే నగదు, ఆభరణాలు, మద్యం, వస్తువుల నియంత్రణకై పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. వారంలోగా మరణించిన, షిఫ్ట్ అయిన, డూప్లికేట్ ఓటర్ల జాబితా తయారుచేసి పీవో కి ఇవ్వాలన్నారు. వల్నరబులిటి మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. జాయింట్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, ఓటింగ్ కు భయపడుతున్నవారిని, అభ్రద్రతాభావాన్ని తొలగించి, నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు చేపట్టాలని, ఓటరును భయపెట్టే వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ సందర్శన చేయాలని, పోలింగ్ స్టేషన్లపై పూర్తి అవగాహన కల్గివుండాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి వసతుల విషయమై లోటుపాట్లు ఉంటే వెంటనే దృష్టికి తెచ్చి, వసతుల కల్పన పూర్తి చేయాలన్నారు. యువతతో బూత్ స్థాయి అవేర్ నెస్ బృందాలు ఏర్పాటుచేయాలని, ప్రతి సెక్టార్ పరిధిలో కనీసం 200 మందికి సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయించి, యాప్ పై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. గత ఎన్నికల్లో లోటర్న్ జెట్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు స్వీప్ కార్యక్రమాల ద్వారా చైతన్యం తెచ్చి, ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. క్రొత్తగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయినచోట, పోలింగ్ కేంద్రాలు షిఫ్ట్ అయిన చోట ఓటర్లకు ఇట్టి విషయం తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. క్రొత్త ఓటర్లు ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా, బిఎల్ఓ ల ద్వారా ఓటు వివరాలు తెలుసుకొనెలా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ ఏజెంట్ ల నియామకం పోలింగ్ కు 5 రోజుల ముందు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు, స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్ ఎన్నికల ప్రక్రియపై, పోలింగ్ కు ముందు, పోలింగ్ సందర్భంలో, పోలింగ్ తర్వాత చేయాల్సిన విధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, రిటర్నింగ్ అధికారులు, ఎసిపిలు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో డిసెంబరు 5 వరకు
ఎన్నికల కోడ్ అమలు

ఖమ్మం, అక్టోబర్ 11(నినాదం న్యూస్):
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఈ నెల 9న విడుదల అయినందున, అప్పటి నుండి డిసెంబర్ 5 వరకు రాష్ట్రంలో ఎన్నికల కోడ్, నిబంధనలు అమల్లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు రూ. 50 వేల వరకే నగదు తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని ఆయన తెలిపారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకొని వెళ్లవద్దని ఆయన అన్నారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే అట్టి మొత్తం సీజ్ చేసి, జిల్లా ట్రెజరీ అధికారుల వద్ద జమచేస్తారని ఆయన తెలిపారు. సరైన ఆధారాలను చూపిస్తే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు నగదును తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో నగదును తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. అధికారులకు ఆధారాలుగా, నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వస్తువులు, ధాన్యం విక్రయం నగదు అయితే సంబంధిత బిల్లు, భూమి విక్రయించిన సొమ్ము అయితే డాక్యుమెంట్లు, సేవల నగదు అయితే లావాదేవీల వివరాలు చూపించాల్సి ఉంటుందన్నారు.

బహిరంగ ప్రకటన

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన అఫ్రీన్ సుల్తానా w/o ఖాజా పాషా సర్వేనెంబర్ 40/ ఈ 1.900 ఎకరాలు అలాగే మహా జబీన్ w/o మహమ్మద్ జంషీద్ 40/ఆ1 3000 ఎకరాల పట్టాభూమి మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన మక్సూద్ పటేల్ s/o ఇదాయత్ మొహియోద్దిన్ కొనుగోలు చేశారు. ఇట్టి భూమిపై ఎవరికైనా అభ్యంతరాలు 10 రోజుల లోపు ఈ

9908 198135

ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.